విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 9 జనవరి, 2025. 4 పేజీలు



ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జోక్యంతో

ఆగిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల తరలింపు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు::ఇందుకూరుపేటలో మరియు గండవరం ప్రాంత వాసులు విద్యుత్ బిల్లులు చెల్లించాలంటే కోవూరు వెళ్లాల్సిన అవసరం తప్పింది. ఇందుకూరు పేట, గండవరం గ్రామాలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను కోవూరు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో విలీనం చేయాలని గత ప్రభుత్వం తీసు కున్న నిర్ణయం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జోక్యంతో రద్ద యింది. ఇందుకూరుపేట, గండవరంలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల విలీనం ఆపాలని ఆ ప్రాంత ప్రజానీకం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మొరపెట్టుకున్నారు ఎమ్మెల్యే విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ని కలిసి ఇందుకూరుపేట, గండవరం గ్రామాలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాల యాలు కోవూరుకు తరలిస్తే ఆ ప్రాంత రైతులు ఎదుర్కునే సమస్యలను వివరించారు. విలీనాన్ని రద్దు చేస్తూ ఇందుకూరుపేట, గండవరంలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు యధాతథంగా కొనసాగేలా కృషి చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కు ధన్యవాదాలు తెలియ చేశారు.

నాయకులు,కార్యకర్తల కష్టమే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల కష్టమే 2024 ఎన్నికల్లో తమను గెలిపించిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిఅన్నారు. మా గెలుపును వారి భుజాలపై మోసి విజయతీరాలకు చేర్చారని గుర్తు చేశారు. బుధవారం ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో వింజమూరు సమీపంలోని ఎస్వీ కల్యాణ మండపం ఆత్మీయ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఎనిమిది మండలాల నుంచి వచ్చిన నాయకులు,కార్యకర్తలతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. భారీ గజమాలలతో ఘన సత్కారం చేశారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూతానుఎంపీగా,కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా ఉన్నామంటే కారణం నాయకులు, కార్యకర్తలేనని,వారి శ్రమ వృథా కాలేదన్నారు. ఎంపీగా టికెట్ ఇచ్చి తనను ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అవకాశం ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రచారానికి వారం రోజులు మాత్రమే వచ్చామని, కానీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 45 రోజులు రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడ్డారన్నారు. మా గెలుపు కోసం వీధుల్లో తిరిగారని, ఓట్ల కోసం ప్రతి గడప తొక్కారని గుర్తు చేశారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ గెలుపును భుజాన వేసుకుని కలిసికట్టుగా పనిచేశారని కొనియాడారు. ఎంపీ సెగ్మెంట్లో తనకు 7 లక్షల 66 వేల మంది ప్రజలు ఓట్లు వేస్తే.. ఒక్క ఉదయగిరి నియోజకవర్గం నుంచే 98 వేల ఓట్లు వచ్చాయని చెప్పారు. ఎంపీ అనే పదవికి సరైన గుర్తింపు, గౌరవం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందన్నారు. నెల్లూరు జిల్లా చరిత్రలోనే ఎప్పుడూ లేనివిధంగా 96 వేల కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన సీఎం చంద్రబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు. రిఫైనరీపై సీఎం చంద్రబాబు తనను ఎంతో ప్రోత్సహించారని, అందుకు చాలా గర్వంగా ఉందన్నారు. బీపీసీఎల్ ఏర్పాటుతో జిల్లాలో

పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా చాలా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. తాను పోటీ చేసింది.ఎంపీ అన్న రెండు అక్షరాల కోసం కాదని, నెల్లూరు ప్రాంతం అభివృద్ధి కోసమన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయడమే తమ ముందు ఉన్న లక్ష్యమని, ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్, ఎంపీగా తాను ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరతామన్నారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గ మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. తామిద్దరికి కష్టం విలువ తెలుసని, ఉదయగిరి నియోజకవర్గం పై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులమన్నారు. నాయకులు, కార్యకర్తలు లేనిదే ఎంపీగా వేమిరెడ్డి, ఎమ్మెల్యేగా తాను గెలవలేమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలు సాధారణమైనవి కాదని, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఎన్నికలు నిర్వహించామన్నారు. అన్నింటినీ ఎదుర్కోగలిగామంటే అది నాయకుల కష్టమన్నారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరినీ, పోలింగ్ ఏజెంట్లను ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీగా వేమిరెడ్డి ఉండటం తమకు ఎంతో మద్దతు ఉంటుందని చెప్పారు. ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేసే ఏకైక వ్యక్తి ఆయనని కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో నారా చంద్రబాబు నాయుడు సహకారంతో అనేక అభివృద్ధి కార్యకర్తలు అమలు చేస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డు ఛైర్మన్అబ్దుల్ అజీజ్మాట్లాడుతూ.. ప్రజలను రాక్షస పాలన నుండి కాపాడిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మూడు పార్టీల నాయకులతో కలిసి ఎంపీ వేమిరెడ్డి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఇంత గొప్ప ఆలోచన చేసిన వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి జత కట్టిందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. రాష్ట్రానికి రాజధాని లేని కాలం నుంచి ఒక ప్రపంచ స్థాయి నగరాన్ని తీర్చిదిద్దే వరకు ఎదిగామన్నారు. ఎంపీ వేమిరెడ్డి జిల్లాలో ఉండటం మన అదృష్టమని, అలాంటి వ్యక్తి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేసేలా అందరం కృషి చేస్తామన్నారు. ఫౌండేషన్ ద్వారా వందలాది మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించడం రాష్ట్రంలోనే తొలిసారని చెప్పారు. ఎంపీ చొరవతో బీపీసీఎల్ కంపెనీ జిల్లాకు వచ్చిందని, దీని ద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. మంచి నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బ్రతికి ప్రజల అవసరాలు తీరుతాయని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రాకముందు నుండే విపిఆర్ ప్రజాసేవలో ఉన్నారని, సొంత నిధులతో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేశారన్నారు. దివ్యాంగుల కోసం 140 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేయడమే కాకుండా మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం ఆయనకే సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్. మాట్లాడుతూఎంపీ వేమిరెడ్డి జిల్లాలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని, గెలిపించిన నాయకులను వదిలేసిన వారు ఉన్నారే గాని, వాళ్లతో ఒక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన ఘనత ఎంపీ వేమిరెడ్డిదేనన్నారు. దేశ చరిత్రలో ఇదో కొత్త సంస్కారం. ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల రాజకీయ నాయకులు కాదని, ప్రజా సేవకులు అని కొనియాడారు. రాష్ట్రంలో అనేకమంది ధనవంతులు ఉన్నారని, ఉన్న ధనాన్ని ప్రజలకు పంచే గుణం ఉన్న వ్యక్తి వేమిరెడ్డి అని అన్నారు. నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం ఆయనని, వాటర్ ప్లాంట్ల ద్వారా ఉదయగిరి దాహం తీర్చిన వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి అన్నారు. జిల్లాలో ఏసీ సుబ్బారెడ్డి గారిని, మాగుంట సుబ్బరామిరెడ్డిని కలగలిపితే ఎంపీ వేమిరెడ్డిని అన్నారు. జిల్లాల్లో 10 కి 10 సీట్లు టీడీపీ కైవసం చేసుకుందంటే అందుకు ఆయనే కారణమన్నారు. వైఎస్ జగన్

2

శాస్త్ర సాంకేతిక రంగాల్లో

విద్యార్థులు ప్రతిభ చూపాలి: మేయర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:::శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తూ సరికొత్త ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి కృషి చేయాలని నగర మేయర్ స్రవంతి పిలుపు నిచ్చారు. బుధవారం నెల్లూరు టౌన్ హాల్‌లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువజన ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నగర మేయర్ స్రవంతి మాట్లాడుతూ యువతలోని ప్రతిభాపాఠవాలను వెలికితీయడం, వారి నైపుణ్యాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలనేది ఈ యువజన ఉత్సవాల ప్రధాన ఉద్దేశంగా ఆమె చెప్పారు.ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు విద్యార్థులు ఆసక్తి చూపాలన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి స్వామి వివేకానందుని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ భాస్కర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్య, ఉద్యోగం మాత్రమే కాకుండా స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని సమాజహితం కోసం, దేశ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ దేశఔన్నత్యాన్ని, మన పురాతన

2

విపిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరులో బుధవారం విభిన్న ప్రతిభా వంతులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు పంపిణీ చేసే కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరితో సమానంగా విభిన్న ప్రతిభావంతులు జీవితంలో ఎదిగేందుకు వారికి మొబిలిటీ అతి ముఖ్యమన్నారు. అప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకు నేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు అవసర మైన ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేయటం సంతోషకం మన్నారు. ఈ ఎలక్ట్రిక్ సైకిళ్ల ద్వారా 20 నుండి 25 కిమీ వరకు వెళ్లగలిగే సౌలభ్యం ఉన్నందున, వారి జీవనోపాధికి ఊతమిస్తాయన్నారు. విపిఆర్ ఫౌండేషన్ సమాజ అవసరాలకనుగుణంగా విస్తృతమైన సేవలు అందిస్తున్నారని, వారికి జిల్లా యంత్రాంగం సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంస్థసిఆర్సి ద్వారా విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయిలో సేవలందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన, మానవాభివృద్ధిలో విభిన్న కోణాలుంటాయని, వాటినన్నింటిని స్పృశిస్తూ సేవలందిస్తున్న విపిఆర్ఫౌండేషన్గొప్ప దనికొనియాడారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే పరమార్ధంగా 10 సంవత్సరాల క్రితం వి పి ఆర్ ఫౌండేషన్ ను స్థాపించడం జరిగింద న్నారు. అప్పటినుండి సమాజంలోని పేద

2లో

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర -కావలి:

కావలి పట్టణం నివాసులు అతిథి హోటల్ నిర్వాహకులు అర్వపల్లి నాగరాజ-సృజనల కుమార్తె కుమారి అర్వపల్లి సులేఖ్య పుట్టినరోజు సందర్భంగా తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాత అర్వపల్లి నాగరాజ, వారి కుమార్తె అర్వపల్లి సులేఖ్య, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ అర్వపల్లి సులేఖ్య పుట్టినరోజు సందర్భంగా నేడు తమ యొక్క సంస్థ ద్వారా పేదలకు దుప్పట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు . అర్వపల్లి నాగరాజ - సృజన దంపతులు గత 8 సంవత్సరాలుగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నానని, వారి ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా పేదలకు సేవ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్వపల్లి సులేఖ్యకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

పెంచలకోనలో వేలం పాటలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలం లోని పెంచలకోన క్షేత్రం నందు 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను షీల్డ్ టెండర్/ బహిరంగ వేలం పాట లు నిర్వహించడం జరిగిందని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహ కాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలియజెసారు. టెంకాయలు మరియు

పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు-72,80,000/-3 ఆలయములు నందు కొబ్బరి చిప్పలు పోగు చేసుకున్న హక్కు- 35,20,000/- టోల్గేట్ నందు రు సుము వసూలు చేసుకుని హక్కు- 27,10,000/- , భక్తులచే సమర్పించబడిన వస్త్రములు సేకరించుకునే హక్కు- 11,00,000/-చెప్పులు భద్రపరుచుకునే హక్కు- 5,65,000/-,పుష్పం విక్రయించు కుని హక్కు- 12, 00,000/-, గత సంవత్సరం రూ. 1,32,03,000/-ఈ సంవత్సర ము రూ. 1,63,75,000/-గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 31,72,000/- అత్యధికముగా స్వామివారి ఆలయమునకు ఆదాయం రావడం జరిగిందని పోరెడ్డి. శ్రీనివాసులు రెడ్డి ఉప కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేసారు.

జగన్ ని కలిసిన బోగోలు మండల నేతలు

విశాలాంధ్ర- బిట్రగుంట: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయ వాడలో నిర్వహించిన నెల్లూరుజిల్లా నాయకుల సమీక్ష సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, వైసిపిజిల్లా అధికార ప్రతినిధి నెల్లూరు శివప్రసాద్, జడ్పిటిసిసభ్యులు మద్దిబోయిన కీర్తన, ఎంపీపీ మేకల సుజాత, నాయకులు మేకల శ్రీనివాసులు జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీపార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి కావలి మాజీ శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పార్టీబాధ్యులుకలిసి జగన్మోహన్ రెడ్డిని అభినం దించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత మొదలైందని, స్థానికంగావైసిపికార్యకర్తలను ప్రతి ఒక్కరిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, అలాగే అధికార పార్టీ నాయకులు వైసీపీ కార్యకర్తలు, నాయకులను పలు విధాలుగాఇబ్బంది పెట్టేఅవకాశం ఉందని, ప్రతి ఒక్కరు ఒకరికిఒకరు అండగా ఉండాలని ఆయన సూచించినట్లు నాయకులు తెలిపారు.

జలదంకిలో కిశోరి వికాసం శిక్షణ

విశాలాంధ్ర-జలదంకి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కిశోరి బాలికల వికాసం పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఆ దశలో బాలికల ఆరోగ్య పరిరక్షణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, సమాజంలో జరిగే దాడులను ఎలా ఎదుర్కోవాలి, పలు అంశాలపై అంగన్వాడి కార్యకర్తలకు, మహిళా సంరక్షణ అధికారులకు, ఏఎన్ఎం లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మజా కుమారి , సూపర్వైజర్ హైమావతి, లోక్సత్తా మాలకొండారెడ్డి, ఉపాధ్యాయినీలు, సాయి విద్యాసంస్థల అధినేత అయ్యల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆక్యుపెన్సీ పత్రం పరిశీలించాకే ఇతర అనుమతులు ఇవ్వండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతుల మేరకే భవన నిర్మాణాలు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పర్యవేక్షించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ను పరిశీలించాకే ఇతర విభాగాలు అనుమతులు మంజూరు చేయాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. జిల్లా వైద్య శాఖ అధికారి, విద్యుత్, ఫైర్, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ ఛాంబర్లో బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సూచించిన నిర్మాణ నిబంధనల మేరకు, అనుమతించిన వరకు మాత్రమే ఎలాంటి నిర్మాణాలైనా చేపట్టాలని సూచించారునగరపాలక సంస్థ భవన నిర్మాణ అనుమతులు, ప్రధానంగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా వ్యాపార వాణిజ్య వ్యవహారాలకై నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను వినియోగించకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పరిశీలించిన తర్వాత మాత్రమే ఫైర్, విద్యుత్, ఇతర ప్రభుత్వవిభాగాలువారి అనుమతులను మంజూరు చేయాలని సూచించారు. ప్రధానంగా ఆసుపత్రులు, కళాశాలలు పార్కింగ్ కు స్థలాలను కేటాయించకుండా ఫైర్ సేఫ్టీ అంశాలను నిర్లక్ష్యం చేస్తూ నిర్మాణాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. వాణిజ్య భవనాలు, కళాశాలలు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆసు పత్రులు, వాణిజ్య భవనాలకు సంబంధించిన అవకాశం వున్న దగ్గర ట్రాన్స్ఫార్మర్లు రోడ్లపై ఉండటం కారణంగా ట్రాఫిక్,ప్రజా జీవనం కు అడ్డంకి లేకుండా వారి ప్రాంగణాల్లోనే ఉండేలా మార్పులు చేయాలని విద్యుత్ విభాగానికి కమిషనర్ సూచించారు. అలాగే నగరంలో అక్కడక్కడ ఉపయోగించని వీధి దీపాల స్తంభాలు రోడ్లపై ఉన్నాయి వాటిని అవసరమైన చోట వినియోగించాలని విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ సూచిం చిన నిబంధనలను, నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, ఆయా నిర్మాణాలను కూల్చి వేస్తా మని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సుజాత, నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఎస్.ఈ రామ్మోహన్ రావు,విద్యుత్విభాగం ఈ.ఈ శ్రీధర్, ఫైర్ డిపార్ట్మెంట్ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ డిసిపి పద్మజ, అధికారులు ప్రకాష్, వేణు పాల్గొన్నారు.

కిశోరీవికాసం మండలస్థాయి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోగోలు మండలం వెలుగు కార్యాలయం సమావేశం మందిరంలో బుధవారం కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అదనపు సిడిపిఓ శారద అధ్యక్షతన మండలస్థాయి" కిశోరీవికాసం" ఒకరోజుశిక్షణాకార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కిశోరీ బాలికలు ఎదుర్కొం టున్న లింగ వివక్షత, సంపూర్ణ ఆహారము, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత ఋతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలను అరికట్టడం, ఆత్మరక్షణ నైపుణ్యం అనేఅంశాలపై అంగన వాడి కార్యకర్తలకు, మహిళాసంరక్షణ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, ఉపాధ్యాయులు ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చి క్షేత్ర స్థాయిలో బాలికలకు పై అంశాలపై అవగాహన కలిగించాలని తెలిపారు. పై కార్యక్రమంలో తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబు, విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జయమ్మ, అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, వెలుగుప్రాజెక్ట్ ఏపిఎం నవీన్, ఉపాధిహామీ ఎపి ఓ శ్రీనివాసులు, ఐసిడిఎస్ మంజుల, బోగోలు మండల సూపర్వైజర్లు కోటేశ్వరి,సుభాషిని,సుప్రజఅంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ చూపాలి: మేయర్

(మొదటి పేజీ తరువాయి)మనం తెలుసుకోవడమే కాకుండా దేశ ప్రజలకు, ప్రపంచానికి చాటి చెప్పాలని సూచించారు. సుమారు 5వేల సంవత్సరాల క్రితమే గొప్ప నాగరికతను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప దేశం భారతదేశమన్నారు. జిల్లా యువజన సంక్షేమశాఖ అధికారి మహేంద్రరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో 750 జిల్లాల్లో యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యువతకు అన్నివిధాల శిక్షణ ఇచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు దేశాభివృద్ధిలో వారి భాగం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా వివరించారు. ఆకట్టుకున్న సైన్సు ప్రదర్శనలు:-యువజన ఉత్సవ్ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, భూకంపాల నుంచి సురక్షితంగా బయటపడటం, బయోగ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ఆధార్ కార్డ్ డేటా ఆధారంగా ఫింగర్ ప్రింట్ ఉపయోగించి ఓటు వినియోగించే యంత్రం మొదలైన ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా స్కిల్ డెవలప్మెంట్, వ్యవసాయంలో సైన్స్ టెక్నాలజీ, ప్లాస్టిక్ ని అరికడుతూ జూట్ బ్యాగుల వినియోగం, సేంద్రియ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనంతరం సైన్స్ మేళా, మొబైల్ ఫోటోగ్రఫీ, యువ రచయిత ల పోటీలు, డ్రాయింగ్,సాంస్కృతిక ప్రదర్శనల్లోవిద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సిఇవో నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ సైన్సు అధికారి కరుణాకర్రెడ్డి, వ్యవసాయశాఖ జేడీ సత్యవాణి, ఎంఇవో హమీద్, నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ అధికారి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయకులు,కార్యకర్తల కష్టమే ....

(మొదటి పేజీ తరువాయి) చేసిన అతిపెద్ద తప్పు వేమిరెడ్డిని వదులుకోవడమేనన్నారు. మాజీ ఎమ్మెల్యే కంబం విజయరామిరెడ్డి మాట్లాడుతూ. ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే సురేష్ ఈ వెనుకబడిన నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతారని ఆయన చెప్పారు. 30-40 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నామని, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా పాలన సాగించాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి కడిగిన ముత్యం లాంటివారని చెప్పారు. నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చేలా ఎంపీ, ఎమ్మెల్యే పనిచేస్తున్నారని వివరించారు. వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులోనూ నాయకుల అనుబంధం ఇలాగే కొనసాగాలని, అందరం కలిసికట్టుగా పనిచేస్తే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ... జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఎంపీ వేమిరెడ్డి కృషి చేస్తున్నారని, సీఎం చంద్రబాబు ఆశీసులతో రాష్ట్రం అన్ని విధాల ముందుకు సాగుతుందన్నారు. అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ మాట్లాడుతూ.. కూటమి నాయకుల సమన్వయం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. దేశానికి ప్రధాని మోడీ, రాష్ట్రానికి సీఎం చంద్రబాబు గారి దిశానిర్దేశంతో అభివృద్ధి చెందుతుందన్నారు. వి.పి.ఆర్ ఫౌండేషన్ తరఫున ట్రై సైకిళ్లు అందుకున్న దివ్యాంగుల కోసం ప్రత్యేక వాహన వసతి కల్పించారు. సమావేశానికి వచ్చిన వారి కోసం ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బీజేపీ ముఖ్య నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విపిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) వర్గాలకు వివిధ స్థాయిల్లో విద్య, మంచినీటివసతితదితరసేవలందిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు150కి పైగాఆర్ఓ ప్లాంట్లను నిర్మించా మన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం లో పర్యటించినప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ మంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించామని, అందుకే మొదటగా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంను ఇక్కడినుంచి ప్రారంభించామన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు సురేష్ మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందిస్తామన్నారు. అడిగిన వెంటనే 35 ఆర్ ఓ ప్లాంట్లను మంజూరు చేసిన విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్రెడ్డికి ధన్యవాదాలన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేల కోట్ల ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ సహాయం చేసే గుణం కొందరికే ఉంటుందని, అటువంటి మంచి మనసు గల వ్యక్తి పార్లమెంట్ సభ్యులుగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. వేమిరెడ్డి వారిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, స్థానిక నాయకులు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 21 అర్జీలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని సర్వేపల్లి బిట్‌ఫైవ్ అనగా పొట్టింపాడులో బుధవారం జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సుకు రైతులు హాజరై ఇరవై ఒక్క అర్జీలు ఇచ్చినట్టు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పొట్టింపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూముల రీ సర్వే కారణంగా అనేకమందికి భూ సమస్యలు ఏర్పడ్డాయని దీంతో రైతులు తమ భూముల సమస్యలు పరిష్కరించాలని కోరడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి గ్రామంలోనూ సదస్సులు ఏర్పాటు చేసి వాటి ద్వారా వచ్చిన అర్జీలనుతీసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తేజ, సర్వేయర్,ఆర్ఐ,నాయకులు విజిల్ రెడ్డి పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి చేస్తాం: గునుకులకిషోర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలో పార్కులను అభివృద్ధి పరిచింది మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ. మున్సిపల్ కమిషనర్ కి మంచి విజన్ ఉంది వైసిపి ఆనాలోచితమైన చర్యల వల్ల ఖజానా మొత్తం ఖాళీ అయింది, అతి త్వరలోనే వారివురి దృష్టికి తీసుకువచ్చిఈ పార్కును అభివృద్ధి పదేందుకు జనసేన పార్టీ మద్దతుగా నిలుస్తుందినెల్లూరు సిటీ పప్పుల వీధి నేతాజీ పార్కు సౌకర్యాలను మెరుగుపరచండి అంటూ జనసేన మద్దతుదారు పొట్లూరు శ్రీనివాసులు అభ్యర్థన మేరకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,సిటీ నిర్వాహకులు కిషోర్ గునుకుల పప్పులవీది ,నేతాజీ పార్కును బధవారం సందర్శించారుఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఆట స్థలం డౌన్లో ఉండడం, డ్రైనేజీ నీటికి బయటికి వెళ్ళే వసతి లేకపోవడంతో చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా మారాయి. పార్కులో లైట్స్ వెలగకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలను, ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారు.సిబ్బంది అసలు లేకపో వటం వలన చెత్త క్లీన్ చేయక అపరిశుభ్రంగా ఉన్నాయి.స్టోన్ హౌస్ పేట మొత్తానికి ఉన్న ఒకే ఒక్క పార్కు పప్పుల వీధి, నేతాజీ పార్క్ స్థానికులే చొరవ తీసుకొని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. పార్కును అభివృద్ధి పరిస్తే స్థానికులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తారని స్థానికులు అభ్యర్థన స్వీకరించి, మున్సిపల్ కమిషనర్‌ని, మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణని కలిసి సిబ్బందిని పరిసరాల, అభివృద్ధి పరుస్తామని తెలిపారు.

నేదురుమల్లి జన్మదిన వేడుకల్లో వైసిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు:వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు తాడేపల్లిలోని జగన్మోహన్ రెడ్డి నివాసంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలలో రాపూరు మండలంలోని వైస్సార్సీపీ నాయకులు దుగ్గిరెడ్డి నరసింహా రెడ్డి, బొడ్డు మధుసూదన్ రెడ్డి, దండౌలు లక్ష్మీనారాయణ రెడ్డి, పోలం రెడ్డి ప్రసాద్ రెడ్డి ఇతర మండల నాయకులు జగన్మోహన్ రెడ్డితో కలసి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఏసి స్టేడియం బుధవారం తిరుపతి నాయుడు కళ్యాణ మండపం లో నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగినదిముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు ,పలగాటి శ్రీనివాసులు రెడ్డి ఇన్స్టలేషన్ ఆఫీసర్‌గా కిలారి శ్రీనివాసులు నాయుడు ప్రెసిడెంట్ ,గువ్వల నారాయణ రెడ్డి సెక్రటరీ, మాగంటి ప్రసాద్ ట్రెజరర్, తలపనేని హరిబాబు గౌ ప్రెసిడెంట్,జాలీ వాకర్ మన్నేపల్లి సురేష్,వైస్ ప్రెసిడెంట్స్,జాయింట్ సెక్రటరీస్,ఇ సి మెంబర్స్‌తో శ్రీనివాసులు రెడ్డి ప్రమాణం చేయించినారు నలుబోలు బలరామయ్య నాయుడు 203 జిల్లా ఎలెక్ట్ గవర్నర్2025,బిరదవోలు రామ్ మోహన్ రెడ్డి,ఎస్కే నసీర్ అహ్మద్,శానం పూడి సుబ్బరాయుడు.వినుకొండ వెంకటేశ్వర్లు, కనకట్ల రఘురాం ముదిరాజ్ కిలారి తిరుపతి నాయుడు వేలూరు రంగారావు, కె అంకిరెడ్డి ఎస్ రాఘవేంద్ర షెట్టి క్లబ్ ప్రెసిడెంట్స్, అన్ని క్లబ్స్ సభ్యుల కొత్తటీంని అభినందించారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు::నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్య తేజ సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక బివి నగర్ కేవీఆర్ పాఠశాల రోడ్డు, లెప్రసీ హాస్పిటల్ రోడ్డు, 22/1 మదర్ తెరిసా సచివాలయం పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. స్థానిక బాయ్స్ హాస్టల్ ను తనిఖీ చేసి వంటశాలలోని భోజనాన్ని తిని చూసారు. విధుల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని హాస్టల్ నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. స్థానిక రోడ్లపై ఉన్న గుంతలను ఇతర ప్యాచ్ వర్క్ లను వేగవంతంగా పూర్తి చేసి కల్వర్టుల ఎత్తును రోడ్డుకు సమాంతరంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.గతం నుంచి ఫ్లోర్ పాయింట్లుగా వాడుతున్న ప్రదేశాలను గుర్తించి నగరపాలక సంస్థ హెచ్చరిక బోర్డులను ఆయా ప్రాంతాల్లో పెట్టాలని ఆదేశించారు. అన్ని డ్రైనేజీ కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు నిరంతరం జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ తనిఖీ చేసి కార్మికులకు ఆప్రాన్‌లు అందించారు. విధుల నిర్వహణలో తప్పనిసరిగా వాటిని ధరించాలని కమిషనర్ ఆదేశించారు.వీధి దీపాల సమస్య లేకుండా ప్రతి విద్యుత్ స్తంభానికి లైట్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఎక్కువ వెలుగులు ఇచ్చే హై మాక్స్ లైట్లు అమర్చాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అమెరికన్ బాప్టిస్ట్ క్రైస్తవ మిషనరీ ఆస్తులు అన్యాక్రాంతం చేయరాదని మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ కమిటీ తెలియజేశారు. గత 35 సంవత్సరాలుగా సిఎస్ నెంబర్ 124/94 కేసులో వాదోపవాదాలు విన్న మీదట పిఏబిసి వారు అక్రమంగా ఆస్తులు అన్యాక్రాంతం చేశారని ఎస్టీ బీసీ కి గాని పిఏబిసికి గాని ఆస్తులు అమ్మే అధికారం లేదని హైకోర్టు తీర్పు ద్వారా తెలియజేశారని అన్నారు.ఎస్టి బిసి ,పిఏబిసి మధ్య ఎలాంటి అమల్గమేషన్ జరగలేదని, పిఏబిసి వారు గత 30 సంవత్సరాలుగా అక్రమంగా ఆస్తులు అన్యాక్రాంతం అయినట్లు కోర్టు ధ్రువీకరించారు. గత 35 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాల ద్వారా ఈ కేసులో విజయం సాధించినందుకు క్రైస్తవ సంఘాలు హర్షిస్తున్నాయని తెలిపారు. పేద ప్రజల విద్య, వైద్య, ఉపాధి, సాంఘిక కార్యక్రమాల కోసం ఏర్పాటుచేసిన సంస్థలు అన్యాక్రాంతం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం తగిన చొరవ చూపాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపాయి.

భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(దళితవాడ) భవిత కేంద్రం ను జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డి వెంకటసుబ్బయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రంలోని పిల్లల మానసిక, శారీరిక వికాసాలు బాగున్నాయని ఐఈఆర్‌టిలు సుభాష్ చంద్రబోస్, నందిత అభినందించారు. ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనుల పరిశీలించారు పాఠశాలలోని హ్యాండ్ వాష్ పాయింట్స్, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా అన్నారు ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ ఉపాధ్యాయులు రామకృష్ణ అభినందించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయమును పరిశీలిస్తూ విద్యాశాఖకు సంబంధించిన అన్ని విషయాలలో మండలం మొదటి స్థానంలో ఉండాలని సిఆర్ ఎంటిలకు, ఎంఐఎస్, డిటిఈఓ మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు సూచనలు సలహాలు చేశారు. మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయ సిబ్బంది, సిఆర్ఎంటిలు, పాఠశాల సిబ్బంది ఏపీసీ డి వెంకటసుబ్బయ్యని సన్మానించారు.

పట్టణ జన విజ్ఞాన వేదిక అవగాహన సదస్సు

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణంలోని బాపూజీ నగర్ నందు బాలికల వసతిగృహము (బి.సి. బాలికల హాస్టల్) లో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యార్థినులకు పర్యా వరణ పరిరక్షణ, ఆరోగ్య సమస్యలు -తీసుకోవలసిన జాగ్రత్తలు, బాల్య వివాహాల వలన కలుగు దుష్ఫలి తాలు, లైఫ్ స్కిల్స్ మరియు కెరియర్ గైడెన్స్ అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్. రమ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, లక్ష్య సాధనకై కృషి చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దిశా నిర్దేశం చేసినారు. జె వి వి అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థినులు ఎక్కువ సమయం సెల్ఫోన్లో గడుపుతూ సమాజానికి దూరమవుతున్నారని కావున పుస్తక పఠనం చేయాలని, కుటుంబంలో మరియు సమాజంలో మానవ సంబంధాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. అదేవిధంగా శాస్త్ర విజ్ఞాన్ని అందిపుచ్చుకొని, నిజం వైపు నడిచి, సమాజంలో పాతుకు పోయిన మూఢనమ్మకాలను పారద్రోలాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి. సుబ్బరామ శర్మ, ముఖ్య అతిథులు డాక్టర్. రమ్య, డాక్టర్. వెంకటేశ్వర్లు, వార్డెన్లు నాగేశ్వరమ్మ, విజయలక్ష్మి, జిల్లా జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు పాపి శెట్టి. జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి. కళ్యాణి, ఉపాధ్యక్షులు ఎస్. కె. ఖాదర్ భాష, సంయుక్త కార్యదర్శులు సి. శారద, బండికోటి. చలపతిరావు, గుణకల. శివయ్య, గాదిరెడ్డి. మురళీకృష్ణ, కె.జాన్, కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎస్. ప్రసాద్, సభ్యులు దామిశెట్టి. బాల సురేంద్రబాబు, గాదిరెడ్డి. రాజశేఖర్ పాల్గొన్నారు.

శివరామకృష్ణ సతీమణి మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇన్చార్జి నువ్వుల శివరామకృష్ణ సతీమణి నువ్వుల రామలక్ష్మి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పరామర్శించారు. రాపూరు మండల టిడిపి నాయకులు నల్లపడ్డ వెంకట్రమణా రెడ్డి, తెలుగుదేశం తిరుపతి పార్ల మెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపోడి రాఘవ రెడ్డి, రాపూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏదోటి కోటినాయుడు, మూలం రెడ్డి మధు సూధన రెడ్డి, సోమయ్య నాయుడు మండల నాయకులతో నివాళుల ర్పించారు.

కిషోరి వికాసంపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో కిషోరి వికాసం శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలకు, మహిళ పోలీసులు, ఎఎన్ ఎం ,వెల్ఫేర్ అసిస్టెంట్లు, స్కూల్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ మంగారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.శిక్షణ కార్యక్రమం సిడిపిఓ టీ.అరుణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సిడిపిఓ మాట్లాడుతూ కిషోరి బాలురు,బాలికలు లింగ వివక్షత గురించి, సంపూర్ణ ఆహారం ఆరోగ్యం గురించి,మెరుగైన విద్య గురించి, వ్యక్తిగత ఋతు స్రావం, పరిశోభ్రత , లైంగిక వేధింపుల నుండి రక్షణ గురించి బాల్య వివాహాలను అరికట్టడం, ఆత్మ రక్షణ గురించి, మానవ అక్రమ రవాణా, వృత్తి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం చిన్నబాబు, సిహెచ్ఓ భాస్కర్, ప్రిన్సిపాల్ పి. రామ్మోహన్, సూపర్వైజర్లు కామేశ్వరి,నీలాంబరి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అదాని కృష్ణపట్నం పోర్టుకు ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కు ప్లాటినం కేటగిరీ కింద సేవా రంగంలో జాతీయ స్థాయి 18వ ఇండియన్చాంబర్ ఆఫ్కామర్స్ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2024ని అందుకుంది. పరిశ్రమలు, వాణిజ్యం పరిశ్రమలు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మహిళా శిశు అభివృద్ధి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్. శశి పంజా, పర్యావరణ శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి రోష్ని సేన్ అవార్డు, మెమెంటో ధృవీకరణ పత్రాన్ని బుధవారం అందజేశారు. కోల్‌కతాలోని తాజ్ బెంగాల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు హెడ్ డ్రై కార్గో ఆపరేషన్స్ మిస్టర్ విజయ్ రాథోడ్ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంది. ఈసందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరత, పర్యావరణ ఆవిష్కరణ మరియు బాధ్యతాయుతమైన వ్యాపార విధానాల పట్ల ఏకేపీఎల్ యొక్క నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని అన్నారు. ఎకెపిఎల్ పర్యావరణ నిర్వహణలో బెంచ్‌మార్క్‌లను నెలకొల్పడం ద్వారా అత్యుత్తమ పర్యావరణ పనితీరును ప్రదర్శిస్తోందని ఆయన అన్నారు.

అల్లూరులో ఘనంగా పోలేరమ్మ జాతర

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :అల్లూరులో శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మంగళవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది.రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి, కోవూరు ఎమ్మె ల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అతిథులకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ అల్లూరులో ఎంతో మహిమ గల తల్లి, శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం, మహద్భాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రజలందరిపై, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపైన పోలేరమ్మ తల్లి ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని అమ్మను వేడుకున్నామన్నారు. ఎటువంటి అరిష్టాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అత్యంత మహిమాగల శ్రీ పోలేరమ్మ తల్లిని మనసారా ప్రార్థించానని తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని తెలిపారు. అల్లూరు అల్లుడిగా అల్లూరు ప్రజలు చూపుతున్న అభిమానం ఎనలేనిదని తెలిపారు.

రాష్ట్రస్థాయి ఏపీ పాలిటెక్ ఫెస్ట్లో

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఈసీఈ డిప్లొమా విద్యార్థులు "నేచురల్ అండ్ మల్టీపర్పస్ సస్టైనబుల్ కోల్డ్ స్టోరేజ్" అనే ప్రాజెక్ట్‌తో రాష్ట్రస్థాయి ఏపీ పాలిటెక్ ఫెస్ట్ 2024-25లో తమ ప్రతిభను ప్రదర్శించారు. డా. ఎం. లక్ష్మణ్ రావు అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సంపత్ కుమార్ మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ విశేష ప్రశంసలను అందుకుంది. కాలేజ్ కరస్పాండెంట్ రామయ్య విద్యార్థులు మార్గదర్శకుల కృషిని ప్రశంసిస్తూ,ఈ ప్రాజెక్ట్‌కు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రశంసలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు.కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డా. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు ఆవిష్కరణను పెంపొందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉండి, విద్యా రంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పుతుంది అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో రెండో స్థానం సాధించి, రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ చూపిన విద్యార్థుల ఈ విజయాన్ని కళాశాల గర్వంగా భావిస్తున్నట్లుగా ప్రిన్సిపాల్ వి.హరిబాబు పేర్కొన్నారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్‌లోప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ వి. హరిబాబు, ఆర్అండ్‌డి డీన్ డా. ఎం. లక్ష్మణ్ రావు, మెకానికల్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

రెడ్ క్రాస్ సభ్యులు నిబంధనల ప్రకారం పని చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఐఆర్ సి ఎస్ నిబంధనల ప్రకారం పని చెయ్యాలని జిల్లా కలెక్టర్ మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఒ.ఆనంద్ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మేనేజింగ్ కమిటీ సభ్యులు తటస్థంగా,నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అలా కాకుండా కొంత మంది రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు స్టేట్ కమిటీ నుండి లేఖలు వచ్చాయన్నారు.కనుక నిబంధనలు ఉల్లంఘించ వద్దని కోరారు.రెడ్‌క్రాస్ సొసైటీలో ఉన్నంతవరకు ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని చెప్పారు. ఇప్పటికే కొంతమంది సభ్యులపై ఆధారాలతో ఫిర్యాదులు అందాయన్నారు. వారందరూ మేనేజింగ్ కమిటీ నుండి స్వచ్ఛందంగా వైదొలగాలని సూచించారు. మిగిలిన సభ్యులు కూడా ఎలాంటి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న వద్దన్నారు. పార్టీలో ఉంటే సొసైటీ కార్యకలాపాలు సక్రమంగా నడపలేరన్నారు. మిగిలిన సభ్యులు ఒకరిని చైర్మన్ గా ఎంపిక చేసి కోవచ్చన్నారు. కోరం లేకపోతే రద్దు చేసి మళ్ళీ ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందన్నారు. మా వద్ద ఆధారాల మేరకు ఫిర్యాదులున్న వారికి నోటీసులు జారీ చేస్తామని, వారు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొనకపోతే 24 గంటల్లోగా వివరణ ఇస్తే పరిశీలన చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులను కలవడంలో ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.ఎలాంటి కుల, మత, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ప్రజలకు సేవాకార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్వో జెఉదయభాస్కర్‌రావు, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిఆర్ఆర్ జూనియర్ కళాశాలను సందర్శించిన

ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కందుకూరు ఈరోజు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ)ఎ. శ్రీనివాసులు కళాశాలను సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలకు కందుకూరులో మంచి పేరు ఉందని ఆ పేరును మంచి ఫలితాలు తీసుకొని వచ్చి కళాశాల గొప్పతనాన్ని కందుకూరు చుట్టుపక్కల ప్రాంతం వారికి తెలిసేలా చేయాలని తెలిపారు. ఇటీవల ప్రభుత్వము ప్రారంభించిన సంకల్ప 2025 ను శ్రద్ధగా వినియోగించుకొని నూరు శాతం ఉత్తీర్ణతను సాధించాలని తెలిపారు. అలాగే సైన్స్ విద్యార్థులను ఉద్దేశించి ప్రాక్టికల్స్ బాగా చేసి రాబోయే ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ని థీరి ఎగ్జామ్స్ ని బాగా రాసి మీ తల్లిదండ్రులకు మీకు మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. అలాగే ఇటీవల కళాశాల ఆవరణలో జరిగిన నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించిన క్రీడ పోటీలలో బహుమతులు పొందిన విద్యార్థులకి మెమెంటో మెడల్స్ ను అందించారు. కందుకూరులో నిర్వహించిన క్రీడలలో జూనియర్ కళాశాల బాలికల టీం ఖో-ఖో లో ద్వితీయ స్థానం (ఎస్తేరమ్మ దీపిక చైతన్య కుమారి బ్రహ్మణి) టీం కైవసం చేసుకోగ,100 మీటర్ల పరుగు పందెంలో,షాట్ పుట్ లో కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి. బలరాం ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అలాగే నెల్లూరులో జిల్లా స్థాయి జరిగిన పోటీలలో బలరాం 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో అండర్ 19 స్కూల్ గేమ్స్ శ్రీకాకుళంలో జరిగినవి ఇందులో థర్డ్ ప్లేస్ సాధించిన బాస్కెట్బాల్ క్రీడాకారులను ఆర్ఐఓ శ్రీనివాసులు ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి పిడి సుబ్బారావు అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

జగన్‌ని కలిసిన మండల నేతలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో నిర్వహించిన నెల్లూరు జిల్లా నాయకుల సమీక్ష సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి నెల్లూరు శివప్రసాద్, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటరమణయ్య, ఎంపీపీ గండవరపు సుగుణ, నాయకులు గండవరం సూరిలు జగన్మోహన్ రెడ్డి కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ బాధ్యులు కలిసి జగన్మోహన్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత మొదలైందని, స్థానికంగా వైసిపి కార్యకర్తలను ప్రతి ఒక్కరిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

బిస్కట్లు తయారీపై క్షేత్రస్థాయి పరిశీలన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పలుకూరు గ్రామం నందు బియ్యం తౌడు మరియు చిరు ధాన్యాలతో తయారు చేసిన బిస్కట్లు పై యొక్క వినియోగదారుల అంగీకారం క్షేత్రస్థాయి పరిశీలన ఇచ్చారు. ఇందులో భాగంగా చిరు ధాన్యాలు (రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అరికలు, సామలు) నందు పీచు పదార్థాలు, బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు కనిజాలు (క్యాల్షియం, ఇరాన్, జింక) బియ్యం, గోధుమలు కన్నా అధికంగా ఉంటాయి అను తెలియజేశారు. మేలైన ఆరోగ్యానికి ధీటైన చిరునామా ఈ చిరు ధాన్యాలు అన్నారు. రోజు వారి ఆహారంలో చిరు ధాన్యాలను తీసుకోవడం వలన పోషకాహార లోపం మరియు వివిధ ఆరోగ్య సమస్యలు (మలబద్దకం, ఊబకాయం, మధుమేహం, కీల నొప్పులు, రక్తహీనత, రక్తపోటు, గుండ జబ్బులు, క్యాన్సర్లు) రాకుండా అరికట్టవచ్చు అను తెలిపారు. అలాగే చిరు ధాన్యాలు రైతు నేస్తాలు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో, నీటి ఒత్తిడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా చిరు ధాన్యాలు పండించవచ్చు

సాహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

విద్యార్థులకు సంక్రాంతి కానుక పంపిణీ

విశాలాంధ్ర - మర్రిపాడు: సాహెూ ఫౌండేషన్ మర్రిపాడు వారి ఆధ్వర్యంలో మర్రిపాడు మండలం లోని తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరూలేని 190 మంది విద్యార్థులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.పదవ తరగతిలో మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పదిమంది విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదు మంది విద్యా ర్థులకు ఒక్కొక్కరికి 5000 వంతున మెరిట్స్ స్కాలర్‌షిప్ లు,ఉన్నత విద్య అభ్యసించుచున్న ఇద్దరు విద్యార్థులకు లాప్ టాప్ లు,క్రీడలలో,చదువులో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులకు తమ వంతు సహకారాన్ని అందించాలనే సదుద్దేశంతో సాహెూ ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి,మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి,మండల టీడీపీ కన్వీనర్ జనార్దన్ నాయుడు,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్య నారాయణ,సెంచరీ ప్యానల్స్ కంపెనీ ప్రతినిధులు రమేష్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,రమణ,సాహెూ ఫౌండేషన్ సభ్యులు సునీతా రాణి, సుబ్బారావు, రమేష్, రాజేంద్రకుమార్, రమణయ్య, గంగాధర్, సుధాకర్, రవి,మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.